
"తలుపులు ప ూసి లోపలికి రండి!" అన్నాడు చైతన్య.

అతని మాటలక ఆ అమ్మాయి విస్మయంగా చూసింది.

అప్పుడు వేళ మధ్యా హ్నం రెండుగంటలు. 'పట్టపగలు ఓ ఆడపిల్ల ఇంటికొస్తే తలుపులు మూసి లో లకు రమ్మంటాడేమిటితను' అనే భావం ఆమె మోములో కదలాడ్డాన్ని అతను గ హించినట్టుగా చిన్నగా నవ్వాడు.



"నాగది పైన ఉంది. ఈ త పుని కామన్‌గా అన్ని వాటాలవాళ్ళూ వాడేది. లోప కి వచ్చేవారుగానీ, బయటికి వెళ్ళేవాళ్ళుగానీ ఎవ్వ రా తలుపులు మూయాలన్నది ఈ ఇంటి ఓ ర్ ఆర్డర్"

అదీ సంగతన్నట్టు చెప్పాడు తన్య.

ఆ మాటలు విన్నాక తేలికప ట్టుగా నవ్వింది ఆ అమ్మాయి, చైతన్య వెనుకే మె ఎక్కుతూ.

ఇద్దరూ గదిలోనికి ప్రవేశిం క 'కూర్చోండి' అంటూ గదిలోని సింగిల్‌ఫ్రేమ కుర్చీని చూపాడ తను.

ఆమె కూర్చుంది. అలా కూర్చుంటూనే ఆ గదిని మొత్తం పరిశీలనగా చూసింది.

ఒకే ఒక్క గదయినా చాలా విశాలంగానే ఉంది. అంతపెద్ద గదిని రెండు భాగాలుగా విడగొడుతూ మధ్యగా పార్టిషన్ కర్టెన్ వ్రేలాడుతోంది. దానిపై రంగు రంగుల పూవులు, లతల డిజైన్ ఆకర్షణీయంగా ఉంది.

ఆమె కూర్చున్న భాగంలో పుస్తకాల ర్యాక్, రైటింగ్ టేబుల్ తోపాటు ఓ టు ఇన్‌వన్, పోర్టబుల్ టీవీ ల్లాంటివి

# తలవని తలపు

## యన్. కె. నాగేశ్వరరావు

కూడా ఉన్నాయి.

"ఆరోజు ఏదో క్యాజువల్‌గా మీ రూముకొస్తానని అన్నారుగానీ, అన్నమాట నిల ట్టుకుని మీరిలా వస్తారని నేను అనుకోలేదు" ఆమె మురుగా స్టూలు లాక్కొని కూర్చుంటూ అన్నా చైతన్య.

ఆమె ఆ మాటలకు బిడియ గా నవ్వింది.

"బాగుంది! స్టేజిమీద ప్రక్క నటీనటులేకాక, స్టేజీ కె రుగా ప్రేక్షకులు కూడా అదిరిపోయేలా డైలాగులు చెప్పే మీరేనా? ఇలా మౌనంగా వుండిపోయారేంటి శైలజగారూ?"

కాస్తంత నాటకీయత జోడించి మరీ చైతన్య అడగడంతో బిడియం వదిలి, అతని అభి నయానికి ఆహ్లాదంగా నవ్వింది ఆమె.

"మీ తీరు చూస్తుంటే, అసలు మీరు ఎలాంటి డై గులూ లేకుండా, కేవలం ఇలా నవ్వడంతోనే, న భై అయిదు నిమి షా నాటిక ప్రదర్శ న కానిచ్చి ప్రేక్షకుల్ని 'అరే! ఈ నాటికలో అస్సలు డైలాగులే లేవే! అయినా బాగుంది!' అనుకునేలా మంత్రముగ్ధుల్ని చేయగలరనుకుంటున్నాను"

"అదేదో మీరే రాయకూడదూ! రంగస్థలం మీ మంచి ప్రయోగం అవుతుంది కూడా.." అంది శైలజ మరో సారి నవ్వుతూ.

"హమ్మయ్య! మాట్లాడేశారు... మీరు ఇలాగే మాట్లాడుతూ ఉండండి. ఈలోగా మనిద్దరికీ కమ్మని స్ట్రాంగ్ టీ తయారుచేసుకు వస్తాను"

చెప్పి, పార్టిషన్ కర్టెన్ తొలగించి, లోపలికెళ్లాడు చైతన్య. ఆ భాగాన్ని కిచెన్ కం డైనింగ్‌రూమ్‌గా విని యోగిస్తున్నాడతను.

"ఏం మాట్లాడమంటారు రచైతగారూ! మీముందు మాలాంటి సామాన్యులకు మాట

**అడల్ట్స్ ఓన్లీ కథ!** **A**

లొస్తాయా చెప్పండీ!'' అంది అత లా వెళ్లగానే శైలజ.

''మీరీ మాట అంటారని ముందే తెలిసే, నేను మీ ముందునుంచి తప్పుకుంది. కనుక మాట్లాడండి. ఫర్వాలేదు'' కర్టెన్‌కు ఇవతలున్నంచే పలికాడు చైతన్య.

''చూశారా? ఇందుకే, ఇంతవర గా నేను మాట్లాడకుండా వున్నదీ...అ..''

''శైలజగారూ! అది ఇందాకటి ఏ కేనండీ! మీ మౌనాన్ని నేను భగ్నం చేసి పారేశా కనుక, ఇహ మీ ఇష్టం. నిరంతరాయంగా మాట్లా డేయటమే. ఊ.. కానివ్వండి మరి!''

అతని మాటలకి ఈసారి గలగలా నవ్విందామె.

చైతన్య తత్వాన్ని బాగా ఇష్టపడ్డం వల్లనే ఆమె అతని రూమ్‌కి రాగలిగింది. ముందు అల చేయడానికి చాలాసేపు ఆలోచించింది. అతని ప తాను ప్రదర్శించే ఆసక్తి గురించి నిజాయితీగా మనసులోనే విశ్లేషించుకుంది.

ఒంటరిగా ఉన్న బ్రహ్మచారి అయి , అదీ వయస్సులో ఉన్న వ్యక్తి రూమ్‌కి ఆవే క్వా ఫికేషన్లున్న ఓ ఆడపిల్ల రావడం చుట్టుప్రక్కల నివ సించేవారికి లక్షన్నర సందేహాలను కలిగిస్తుందన్న సంగతి ఆమెకు తెలియంది కాదు.

'లోకులెలా అనుకున్నా ఫర్వాలేద మన మనసుల్లో మలినం లేకుండా ఉంటే చాల...' అనే అనుకుంది. ఆ ధైర్యంతోనే ఇక్కడకు రాగలిగింది.

శైలజకు నాటకాల్లో నటించడం అ ది ప్రొఫెషన్.

కానీ, చైతన్యకు మాత్రం నాటికల్రా యడం హాబీ. అంతే! అతనికి లక్షణమైన బ్యాంకు జాబ్ ఉంది. అది చేసుకుంటూ ఖాళీ వేళల్లో కథలు వ్రాస్తుంటాడు. అప్పుడప్పుడూ ఔత్సాహిక నాటక సంస్థల కోసం నాటికలు రాస్తూ ఉంటాడు.

అలా అతను రాసిన రెండునాటికల నాలుగైదు పరిషత్‌లలో ప్రదర్శించబడి, ఆ రంగంలోనూ అతని కంతో, ఇంతో పేరునే తెచ్చాయి. అం తే చైతన్యకు నాటకరంగంతో పరోక్ష సంబంధమే వ్వ, ప్రత్యక్ష సంబంధం లేదు.

అడిగినవాళ్ళకి నాటిక రాసిచ్చెయ్య ం తప్ప, ఆ సంస్థ నిర్వహణ, నాటిక ప్రదర్శన వి యాలను పట్టించుకోడు. అసలావైపే వెళ్లడు. ఖాళీ సమయాన్ని రాయడానికే వినియోగించట ం అతనికల వాటు. మునగపాక బ్రాంచిలో పనిచే న్నంతకాలం అలాగే జరిగిపోయేది. కానీ ఇదిగో వా రం రోజుల క్రిందట విజయవాడ బ్రాంచికి బదిలీ వచ్చాక, అలా వచ్చిన రోజునే పాత మిత్రుడు క పించాక బ్యాంక్ డ్యూటీ తర్వాత, రచనావ్యా సంగంతోపాటు నటనారంగం కూడా అతని వ్యసనం అయ్యింది.

అక్కడే చైతన్యకు శైలజతో తొలి ప రిచయం అయ్యింది. అదెలా జరిగిందంటే సాయ ంత్రం వేళ, బ్యాంకులో డ్యూటీ ముగించుకుని బై క్‌తో బయటకు వచ్చిన చైతన్య తననెవరో పేరుపెట్టి మరీ పిలుస్తుండడంతో 'ఇక్కడ మనకు తెలిసిన వాళ్లెవ రబ్బా?!' అనే సందేహంతో వెనక్కి తిరిగి చూశాడు.

రవీంద్ర నవ్వుతూ అతని వైపే వస్తున్నాడు.

''హాయ్ రవీంద్రా! నువ్వు ఈ వూళ్లోనే ఉంటున్నావా?'' కాలేజీ రోజుల్లోని మిత్రుడు కనిపించిన ఆనందంతో అడిగాడు.

డిగ్రీ తర్వాత హైదరాబాద్ వెళ్ళడం, అక్కడే బ్యాంక్ టెస్ట్ రాసి పాసవ్వడం, ఇంటర్వ్యూ, ట్రైనింగ్, పోస్టింగ్ అన్నింటి గురించి చెప్పాడు చైతన్య.

''అంటే ఫస్ట్ పోస్టింగ్ మునగపాకేనన్నమాట. విజయవాడకెప్పుడు ట్రాన్స్‌ఫరయ్యిందీ?''

''ఇవ్వాళే జాయినయ్యాను. గుడ్‌గాడ్! ఈ ఊర్లో తెలిసినవారెవ్వరూ లేరన్న లోటు నువ్వు తీర్చేశావు!''

''అయితే తమరింకా శతమర్కటంగానే కంటిన్యూ అవుతున్నావన్నమాట?'' అన్నాడు నవ్వుతూ రవీంద్ర.

''బ్రహ్మచారినేగానీ, శతమర్కటం కాదు కదా, సింగిల్ మర్కటాన్ని కూడా కాదు. నమ్మాలి!'' తనూ నవ్వాడు చైతన్య.

''సర్లే ఏవో విట్టేశానుగానీ, లైఫ్‌లో ఎంచక్కా సెటిలయ్యావు. పెళ్లి చేసుకోవచ్చుగా? నేను చూడు. డిగ్రీ కాగానే మా అత్తకూతుర్ని చేసేసుకుని, వ్యవసాయం మీదొచ్చిన ఆదాయంతో ఈజీగా బండి లాగేస్తున్నాను''

''ఈ ఏడాది చేసుకోవాలనుకుంటున్నాను. ఈ సంగతి ఇవ్వాళో, రేపో ఇంటికి రాయాలి. మంచి సంబంధం చూసిపెట్టమని...''

''అలాక్కానీ, నీ పెళ్లి నేనే దగ్గరుండి చేస్తాను'' చైతన్య భుజం తడుతూ ఎంకరేజిమెంటుగా అన్నాడు.

''అది సరే. వ్యవసాయమేనా? ఇంకేమన్నా వ్యాపకాలు పెట్టుకున్నావా?'' అడిగాడు చైతన్య.

''వ్యాపకమా? ఓహ్! నీకు తెలీదు కదూ! యంగ్ మెన్స్ డ్రామా క్లబ్ అని ఓ సంస్థని నడుపుతున్నానోయ్. నాటికలు, నాటకాలు ప్రదర్శించడం చేస్తుంటాం. అన్నట్టు చెప్పడం మరిచాను. సాయంత్రం ఆరుగంటల నుంచి రెగ్యులర్ రిహార్సల్సున్నాయి. అందర్నీ పరిచయం చేస్తాను పద. అవునూ... ఇవ్వాళే జాయినయ్యానన్నావు. రూము గట్రా?...''

''ఇక్కడకు రావడానికి ముందే బ్యాంకు స్టాఫ్ వాళ్ళు చూసిపెట్టారు. గాంధీనగర్ రెండోవీధిలో పచ్చరంగు డాబా. పైనున్న ఒక్కగదీ నాకోసం. రూమ్ బ్యాంకుకు దగ్గరే. మునగపాక నుంచి వస్తూనే సామాన్లు తెచ్చేసుకున్నానేమో బెడదలేదు'' వాళ్లలా మాట్లాడుకుంటుండగా ఆర్డరు చేసిన కాఫీ లొచ్చాయి. ఒకటి చైతన్యకిచ్చి, తనొకటి సిప్ చేస్తూ ''రాత్రి భోజనం మా ఇంట్లోనే... రిహార్సల్స్ కాగానే వెళ్దాం'' అన్నాడు రవీంద్ర.

కాదన్లేదు చైతన్య.

ఇద్దరూ రిహార్సల్ జరిగేచోటుకు వెళ్లేసరికి అక్కడ చాలామంది ఉన్నారు. అందరికీ చైతన్యని పరిచయం చేశాడు రవీంద్ర. ఆ నాటికలో పాల్గొంటున్నవారంతా ఉద్యోగమో, వ్యాపారమో చేస్తూ హాబీగా ఈ రంగంలోకి వచ్చినవారే.

## గుడ్‌నైట్ కబుర్లు



గుడ్‌నైట్ చెప్పగానే మీరేం చేస్తారని అడిగితే చాలామంది చెప్పే జవాబు 'నిద్రపోతాం' అని. అదే ఆన్సర్‌ని సిన్సియర్‌గా చెప్పమంటే 'సెక్స్'కు ప్రిపేర్ అవుతాం అని ముసిముసి నవ్వులు రువ్వుతారు.

ఓ సర్వే ప్రకారం...

కొత్తగా పెళ్లయిన వాళ్ళు, పెళ్లయిన రెండేళ్ల వరకూ తరచూ 'సెక్స్'లో పాల్గొంటారట.

ఆ తర్వాత వీక్లీ ఒన్స్...! ఆ తర్వాతైతే ఖచ్చితంగా చెప్పలేకపోతారట.

దీనికి వీళ్లు చెప్పే కారణాలు- బిజీ లైఫ్, ఆర్థిక ఒత్తిడులు, స్ట్రెస్... అని చెప్పినా భార్య మీద ఇంటరెస్ట్ తగ్గడం ఓ కారణం కాగా కెరీర్ పట్ల శ్రద్ధ మరో కారణం కావచ్చుని మరి కొందరి అభిప్రాయం.

దీనికో చిట్కాను ఆ సర్వే వాళ్లే సెలవిచ్చారు. నెలకోసారో మూడు నెలలకోసారో ఏదైనా మంచి హోటల్‌లో ప్రయివసీగా గడపడం. కనీసం సంవత్సరానికోసారయినా ఏదయినా హిల్ స్టేషన్‌కి వెళ్లడం బావుంటుంది. జాయింట్ ఫామిలీలో వుండేవారు తప్పనిసరిగా వెళ్లితీరాలి.

ఏది ఏమైనా 'సెక్స్' నిత్యావసరం కావాలని అందరి తాపత్రయం.

**-విరజ**

''శైలజగారు రాలేదా?'' పరి యాలు ముగియగానే అడిగాడు రవీంద్ర.

''అదిగో మాటల్లోనే ఆమె వ న్నారు'' అన్నారెవరో.

శైలజ వచ్చి వాళ్లకు దగ్గరగా క ర్చీ లాక్కొని కూర్చొంది. ''సారీ! నేనే లేటయి ట్టున్నాను''

''నోనో... ఇవ్వాళేగా ప్రారంభ , ఫర్వాలేదు. బైదిబై... ఇతను చైతన్య. నా బా మిత్రుడు. ఇక్కడ బ్యాంకులో పని. అంతేకాదు క బ గట్రా రాస్తూ తెగ సంపాదిస్తూంటాడు...'' చె ప్పాడు రవీంద్ర.

''హలో.. నమస్తే!'' అంది శైల మృదువుగా.

''చైతన్య పేరుతో మీరాసిన కథ చాలానే చదివాను నేను. చాలా బాగుంటాయి మిమ్మల్నిలా కలవడం చాలా ఆనందంగా ఉంది''

''థ్యాంక్యూ! నాకూ ఈ అను వం ఆనందంగానే ఉంది. ఎందుకంటే నేను చాలా లంగా కథలు రాస్తున్నా, ఇలా ప్రత్యక్షంగా బ టపడ్డం ఇదే తొలిసారి అందుకని...'' నవ్వాడు చై న్య.

''వెరీ నైస్'' బదులుగా అంది ం.

''చైతూ! నువ్వు అలా కూర్చో మేము రిహార్సల్స్ ప్రారంభిస్తాం'' అని రవీంద్ర అన ంతో వాళ్లకు దూరంగా ఒక మూలన కుర్చీ వే సుకుని కూర్చొని చూడ్డంలో పడ్డాడతను.

నాటిక ఇతివృత్తం బాగుంది. త్రధారులూ బాగానే చేస్తున్నారు. ముఖ్యంగా లజ.

అంతవరకూ ముక్కూ, ముఖ తెలీని ఆ అపరిచితురాలు పరిచయమైన పదినిమి లు గడవకుండానే తనకెంతో ప్రియమైనదిగా మార న్ని అతను అనుభవపూర్వకంగా తెలుసుకుంటు న్నాడు. సన్నగా, అయిదూ అయిదు ఎత్తుతో పొం కగా ఉన్న ఆ అమ్మాయి, అందునా నాటకాల మ్మాయి ఉన్నట్టుండి తన మనసుని ఎందుకలా కల్లోలపరుస్తుందో అతనికి అర్థం కావడం లేదు.

ఆరోజే కాదు. వరుసగా నెలర జులు చైతన్య అక్కడ రిహార్సల్స్‌కు హాజరవుత నే ఉన్నాడు.

కాలేజీ లైఫ్‌లోనూ, ఉద్యోగం చ్చాక ఈ ఐదేళ్లలోనూ ఎప్పుడూ ఏ అమ్మాయి తన్నింతగా కలవరానికి గురిచేయలేదు. పోస్టు గ్ర డ్యుయేషన్ చేసి, హాబీగా కాకుండా ప్రొఫెషనల్‌గా శైలజ నటిస్తుందంటే ముందు నమ్మలేకపోయా డు చైతన్య.

'ఏదో ఉద్యోగం చేసుకోవచ్చు . అందరూ చులకనగా, అదోలా చూసే నాటకాల మ్మాయిగా జీవించటంకంటే!' అనుకున్నాడు ముం .

కానీ, సహనటులతో ఆమె ప్ర వన, వాళ్లంతా ఆమెకిచ్చే గౌరవం ఇవన్నీ చూశాక. ' క్కడైనా మన ప్రవర్తనబట్టే అవతలివాళ్ళు ప్రతిస్పంద కూడా ఉంటుందన్న' విషయం అర్థమయ్యిందత కి.

దాంతో శైలజ పట్ల అతనిలోని రాధన మరింత పెరిగింది. దాని పర్యవసానమే అ ను ఆమెని తన రూమ్‌కి ఆహ్వానించడం.

★ ★ ★

వేడిగా పొగలు గ్రక్కుతున్న రెండు టీ కప్పులతో ఆమె ముందుకొచ్చి నిలిచాడు చైతన్య.

''నా ఆతిథ్యం స్వీకరించండి!'' అన్నాడు ట్రేని ఆమెకి దగ్గరగా పెట్టి. ''థ్యాంక్యూ!'' అందామె ఒక కప్పును అందుకుంటూ.

''ఆ మాట టీ త్రాగాక చెప్పండి!'' అన్నాడు నవ్వుతూ చైతన్య.

''త్రాగడం ఎందుకు? చూస్తేనే తెలుస్తోంది మీ ప్రతిభ. రంగు, రుచి, చిక్కదనం... అన్నీ ఉన్నట్టే ఉన్నాయి...'' అచ్చంగా టీవీ ఎడ్వర్‌టైజ్‌మెంట్‌లా ఆమె అనడంతో ఇద్దరూ క్షణంసేపు నవ్వుల నావలో తేలియాడారు. సరిగ్గా అప్పుడే చైతన్య చేతిలోని టీ కప్పు తొణికి అందులో టీకాస్తా ఆమె చీరపై ఒలికింది. అతను కంగారుపడ్డాడు.

''సోహ్!... సారీ...'' అంటూ తన చేతిలో కప్పుని క్రిందపెట్టి, గాభరాగా ఆమె చీరపై టీ మరక పడకూడదనే ఆలోచనతో తుడవబోయాడు.

''అయ్యో! ఆగండాగండి!'' హఠాత్తుగా జరిగిన ఈ సంఘటనకి విస్తుపోయిన ఆమె అతన్ని వారించబోయింది. ఆమె మనసులో భావసంచలనం వేరుగా ఉంది.

'టీ తనమీద ఒలకడం యాదృచ్ఛికంగా జరిగిందా లేక చైతన్య కావాలని చేసిందా?' అనే మీమాంసతో ఆమె కొట్టుమిట్టాడుతోంది. 'నాటకాలు వేసే అమ్మాయే కదా! పైగా పిలవగానే రూమ్‌కి ఒంటరిగా వచ్చింది అనే తేలికభావంగానీ అతనిలో ఏర్పడలేదు కదా' అని కూడా అనుకుంది.

ఆమె భావాలతో సంబంధం లేకుండా స్వచ్ఛమైన లేతరంగులో ఉన్న ఖరీదైన ఆమె చీర పాడవకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఒలికిన టీ చుక్కలను తుడిచే ప్రయత్నంలోనే ఉన్నాడు చైతన్య.

''లుక్ మిస్టర్!'' ఒక్కసారిగా కరకుగా శైలజ గొంతు మారిపోవడంతో ఉలిక్కిపడి తలెత్తి చూశాడు చైతన్య.

ఎంతో ప్రసన్నంగా ఉండే ఆమె కళ్ళు నిప్పుల వర్షం కురుస్తున్నట్టుగా కనిపించడంతో చలించిపోయాడు.

''చదువుకున్నారు. ఉద్యోగం చేస్తున్నారు. పైగా రచయితగా పెద్ద పేరు కూడా తెచ్చుకున్నారు. కానీ ఇంటికొచ్చిన ఒంటరి ఆడపిల్లతో ఇంత ఛీప్‌గా బిహేవ్ చేస్తూ...'' తర్వాత మాటలు రానిదానిలా ఆగిపోయింది శైలజ.

అప్పటికే ఆమె నుంచి తగిలిన మాటల బాణాలకు చైతన్య మతిపోయింది. దిగ్గునలేచి నిలబడ్డాడు చైతన్య.

''సారీ ఐయాం ఎక్స్‌ట్రీంలీ సారీ. మీరనుకుంటున్న భావం నాలో ఏ కోశానా లేదు'' అనేశాడు.

''మరి ఏ భావం వుందో. అసలు మీకెంత ధైర్యం నన్నిలా చేయడానికి''

''మీమీద నాకున్న భావం చెప్పడానికి ధైర్యం తెచ్చుకుందామనే, మిమ్మల్ని ఇక్కడకు పిల్చింది. కాకపోతే, జరిగిన సంఘటన మరొకటయ్యింది అంతే!''

ఈసారి చాలా నిశ్చయంగా చెప్పేశాడు అతను.

''అసలు మీరేం మాట్లాడుతున్నారో తెలిసే మాట్లాడుతున్నారా?''

''ఆ... పూర్తిగా తెలిసే మాట్లాడుతున్నాను. కాకపోతే, నా అభిప్రాయమే మీకు అర్థం కావడంలేదు''

ఆమె గొంతులో కాఠిన్యం తగ్గడంతో, తన ముఖంలోనికి, నవ్వును తెచ్చుకుంటూ అన్నాడు చైతన్య.

''ఎందుకా నవ్వు? చేసిందంతా చేసి...'' అతని వంక విస్మయంగా చూస్తూ అందామె.

''ఏం చేయలేకపోయాననే ఈ నవ్వు! సిగ్గులేని ముఖానికి నవ్వే శింగారం అంటారుగా పెద్దలు...''

ఈసారి శైలజ నవ్వకుండా ఉండలేకపోయింది. ఎంత తొక్కి పెడదామని ప్రయత్నించినా పెదవులు దాటి ఆ నవ్వు బయటుకు రానేవచ్చింది.

పరిచయం అయిన తొలిరోజునుండి చైతన్య ఆమె మనసుని గిలిగింతలు పెడుతూనే ఉన్నాడు. తనని చూడగానే అతని కళ్ళలో కదలాడే ఆరాధనాభావాన్ని సైతం ఆమె గ్రహించింది.

కాకపోతే, నాటకాలు వేసే అమ్మాయి అనే తేలిక భావం అతని మనసు పొరల్లో ఏదోమూల వుందేమోనని భయపడుతూ వస్తోంది. కానీ, ఆ భయం ఇప్పుడు మంచుతెరలా తొలగిపోయింది.

''అమ్మదొంగా! ఎంత భయపెట్టావ్?'' చనువుగా ఆమె నెత్తిన ఓ మొట్టికాయ వేశాడు చైతన్య.

''ఏమిటి సార్! ఆ చొరవ. అయినా జీలకర్రా-బెల్లం పెట్టాల్సినచోటున మొట్టికాయలు మొట్టడం ఏమిటి ఖర్మ!'' అతన్ని దూరంగా నెట్టుతూ అంది.

ఆ ప్రయత్నం సాగనియ్యలేదు చైతన్య. ఆమె రెండుచేతుల్నీ అందుకుని తనచుట్టూ పొదువుకున్నాడు. ముఖంలో ముఖం పెట్టి, ''ఎంతయినా మీలాంటి అమ్మాయిల్తో అబ్బాయిలు జాగ్రత్తగానే ఉండాలి సుమా!'' అన్నాడు.

అతనంత దగ్గరగా తనని హత్తుకోవడంతో తనూలతిక అల్లల్లాడగా, ''ఎందుకనో'' అంది వణికే పెదవులతో.

''ఎందుకనా? మీ మనసులోని మాటని మీలోనే దాచేసుకుని, అవతల మనిషిని మాత్రం దోషిగా చేయడం మీకే తగును కనుక. లేకపోతే తలవని తలంపుగా జరిగిన చిన్న పొరపాటుకి ఎంత భయపెట్టేసావని...'' ఆమె లేత నాజూకు పెదవులపై కొనగోటితో సున్నాలు చుడుతూ అన్నాడు చైతన్య.

''నేనలా భయపెట్టకపోతే, మీరిలా బయటపడేవారా? మనమెంతకాలమైనా ఒకర్నొకరం ఆరాధించుకుంటూనే ముసలివాళ్లం అయిపోదుం కూడా. అందుకే తలవని తలంపుగా వచ్చిన అవకాశాన్ని చేజారిపోకుండా ఇదిగో ఇలా ఒడిసిపట్టేసుకున్నాను...'' అతని వీపు చుట్టూ చేతులు బిగిస్తూ చెప్పిందామె.

''థ్యాంక్యూ!'' అన్నాడతను ఆమె నుదుటిపై తీపి ముద్దు పెడుతూ.

★